నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 5 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 5, 2023
BHADRADRI KOTHAGUDEM
పేజీలు PAGES : 8




ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావును కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాతా మధు



ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

## బాధ్యతాయుత ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

8వ పేజీలో

- కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత పటిష్టం చేస్తాం
- ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్

# మిచౌంగ్ దడ

- ఉమ్మడి జిల్లాను వణికిస్తున్న తుపాన్
- చేతికొచ్చిన మిర్చి, పత్తి, వరి పంటలకు ముప్పు
- రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు
- పంటలపై టార్పాలిన్లు కప్పాలని, వ్యవసాయ పనులు వాయిదా వేయాలని సూచన



సారపాక: వర్షసూచనతో ధాన్యం రాశులపై కప్పిన పరదాలు



వరి కోతలు షురూ అయ్యాయి. మిర్చి ఏరడం.. పత్తి తీయడం వంటి పనులు జోరందుకున్నాయి. కొన్నిచోట్ల పంట ఉత్పత్తుల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. అంతా మంచే జరుగుతుందనుకున్న తరుణంలో సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాపై మిచౌంగ్ తుపాన్ ప్రభావం పడింది. వాతావరణం ఒక్కసారిగా వర్షాకాలంలా మారిపోయింది. ఉదయం నుంచే దట్టమైన మబ్బులు కమ్ముకొని అక్కడక్కడా వర్షపు జల్లులు కురుస్తున్నాయి. కల్లాల్లో, పంట విక్రయ కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యాన్ని, మిర్చి పంటను కాపాడుకునేందుకు రైతులు పాట్లు పడుతున్నారు. ఎక్కడికక్కడ టార్పాలిన్లు, పరదాలు కప్పుతున్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు పంట ఉత్పత్తులను విక్రయానికి తీసుకొచ్చిన రైతులు తొలుత ఆందోళన చెందారు. మధ్యాహ్నంలోపు క్రయవిక్రయాలు, కాంటాల ప్రక్రియ పూర్తి కావడంతో ఇటు రైతులు, మార్కెట్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. రెండు జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కొత్తగూడెం, వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

-మధ్య పేజీలో..

*- భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)/ఖమ్మం వ్యవసాయం*

## ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్

### తుపాన్ నేపథ్యంలో నేడు విద్యాసంస్థలకు సెలవు : కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్/మామిళ్లగూడెం, డిసెంబర్ 4: మిచౌంగ్ తుపాన్ దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇప్పటికి పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతుండగా.. మరికొన్ని చోట్ల వాతావరణం చల్లబడి ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. రాబోయే రెండు రోజుల పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మంగళవారం అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు హాస్టల్ వదిలి వెళ్లకూడదని సూచించారు. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. అత్యవసర సహాయం కోసం జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూములో ఉన్న 1077, 9063211298 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు



ఆర్ఎల్‌సీ కార్యాలయంలో గుర్తింపు సంఘం ఎన్నికలపై సమీక్షిస్తున్న డీవైసీఎల్‌సీ

- రేపు ఓటరు జాబితా పరిశీలన
- 7న రిటర్నింగ్ అధికారి ఎదుట అభ్యంతరాల స్వీకరణ
- 8న తుది ఓటర్ల జాబితా విడుదల
- 11 ఏరియాల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్న 39,991 మంది బొగ్గుగని కార్మికులు

8వ పేజీలో

## ప్రజలకు మరింత మేలు చేయాలి

కాంగ్రెస్ భిన్నంగా వ్యవహరిస్తే మేం ప్రజల తరపున నిలబడతాం

విలేకరుల సమావేశంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్

8

## కల్యాణం.. వైభోగం ఆనంద రాగాల శుభయోగం

- రేపటి నుంచి పెండ్లి ముహూర్తాలు
- ఆరు నెలల పాటు ఇక వెడ్డింగ్ సీజనే..
- పెళ్లి బాజాల నుంచి ఫొటో షూట్ వరకు ఊరూరా సందడే సందడి

మధ్య పేజీలో..